హదీసు 39 الحديث

# ఇస్లాంలో 'ఇబ్బంది'కి మన్నింపు

عَنْ ابْنِ عَبَّاسٍ (رَضِيَ اللهُ عَنْهُمَا) أَنَّ رَسُولَ اللَّهِ (ﷺ) قَالَ: "إنَّ اللَّهَ تَجَاوَزَ عَنْ أُمَّتِي الْخَطَأَ وَالنِّسْيَانَ وَمَا اسْتُكْرِهُوا عَلَيْهِ" .

حَدِيثٌ حَسَنٌ، رَوَاهُ ابْنُ مَاجَهْ [رقم:٢٠٤٥]، وَالْبَيْهَقِيّ في السنن [رقم ٧/٣٥٦].

## పదాల విశ్లేషణ

**تَجَاوَزَ 'తజావజ' :**
(క్రియ) : మన్నించాడు, చరిపివేసాడు, క్షమించాడు.

**أُمَّتِي 'ఉమ్మతీ' :**
(నా జాతివారు) : ఎవరైతే ఇస్లాం స్వీకరించి యున్నారో వారిని 'ఉమ్మతుల్ ఇజాబహ్' అంటారు.

**اَلْخَطَأُ 'అల్ ఖతఅ' :**
(పొరపాటు) : అంటే అతను ఒకవని చేయాలనుకుంటాడు కాని అతని ఉద్దేశము లేకుండానే మరోదానితో తలబడుతాడు.

**اَلنِّسْيَانْ 'అన్ న్నిస్‌యాన్' :**
(మరచిపోవుట) : తెలిసిన వస్తువుని పట్ల హృదయ మరుపు.

**اَلْإِكْرَاهْ 'అల్ ఇక్‌రాహ' :**
(బలవంతము.) : ఇతరుల ప్రొత్బలముతో, అతను కోరుకోకుండానే/ అతని ఇష్టము లేకుండానే.

## అనువాదం

హజ్రత్ ఇబ్నె అబ్బాస్(ﷺ) కథనం: దైవ ప్రవక్త (ﷺ) అన్నారు: "నిశ్చయంగా అల్లాహ్ నా ఉమ్మత్(జాతి) పై నుండి పొరపాటును, మర్చిపోవుటను, మరియు ఏదైన (హరాం) విషయమును అయిష్టం(బలవంతం)గా చేసినట్లైతేను వాటిని మన్నించివేసాడు".

---

పుస్తక సూచనలు

ఇబ్నె మాజా- 2045, బైహఖీ సునన్‌లో -7/356 .

## హదీసు ప్రయోజనాలు

1. అల్లాహ్ ఈ 'ఉమ్మత్' (జాతి)పై దయతలిచాడు. ప్రత్యేకించి మన్నించడము, (పొరపాట్లను) దూరము చేయడము ద్వారా.

2. అల్లాహ్ యొక్క విశాలమైన కారుణ్యము. ఆయన కారుణ్యము ఆయన కోపముపై అధిగమించియుంది. ఆయన మన్నించడం ద్వారా: పొరపాటును, మర్చిపోయిన దాన్ని అయిష్టం(బలవంతం)గా చేసిన దాన్ని.

3. 'అంగీకారం పొందిన ఉమ్మత్' యొక్క ప్రాముఖ్యత. దీనికై ఆధారం: 'నిశ్చయంగా అల్లాహ్ నా ఉమ్మత్ (జాతి) పై నుండి దూరము చేసాడు.'

4. మరచిపోయినవాడిని, పొరపాటుకు పాల్పడినవాడిని నేరపరంగా ఒకే చోట జోడించ బడింది. ఎందుకంటే వారికి పాపము లేదు.

5. ఎవరినైనా బలవంతము చేసినట్లైతే అది వాఖ్యపరంగానైన, లేక కార్యపరంగా నైన దానిపై పూచి లేదు దీనికై ఆధారం: 'అయిష్టం (బలవంతం)గా చేసినట్లైతేను'.